# సాతాను లక్షణములు కలిగిన స్త్రీలు

**1, మరణము కన్నా ఎక్కువ దుఃఖము కలిగించే స్త్రీ:**

ప్రసంగి 7:26. మరణముకంటె ఎక్కువ దుఃఖము కలిగించునది ఒకటి నాకు కనబడెను; అది వలల వంటిదై, ఉరులవంటి మనస్సును బంధకములవంటి చేతులును కలిగిన స్త్రీ; యెలోహీం దృష్టికి మంచివారైనవారు దానిని తప్పించుకొందురు గాని పాపాత్ములు దానివలన పట్టబడుదురు.

**2, జార స్త్రీ: యెలోహీం నిబంధన మరచు స్త్రీ:**

సామెతలు 2:16. మరియు అది జారస్త్రీనుండి మృదువుగా మాటలాడు పరస్త్రీనుండి నిన్ను రక్షించును.

17. అట్టి స్త్రీ తన ¸యౌవనకాలపు ప్రియుని విడుచునది తన యెలోహీం నిబంధనను మరచునది.

18. దాని యిల్లు మృత్యువునొద్దకు దారితీయును అది నడచు త్రోవలు ప్రేతలయొద్దకు చేరును

19. దానియొద్దకు పోవువారిలో ఎవరును తిరిగి రారు జీవమార్గములు వారికి దక్కవు.

Isaac E. Kusuma

**3, వివేకములేని సుందర స్త్రీ:**

సామెతలు 11:22. వివేకములేని సుందరస్త్రీ పంది ముక్కుననున్న బంగారు కమ్మివంటిది.

**4, మూఢురాలైన స్త్రీ: తన ఇల్లు తానే నాశనము చేసుకొను స్త్రీ:**

సామెతలు 14:1. మూఢురాలు తన చేతులతో తన యిల్లు ఊడబెరుకును.

**5, గయ్యాళి స్త్రీ:**

సామెతలు 21:9. గయ్యాళితో పెద్దయింట నుండుటకంటె మిద్దెమీద నొక మూలను నివసించుట మేలు.

సామెతలు 27:15. ముసురు దినమున ఎడతెగక కారు నీళ్లును గయ్యాళియైన భార్యయు సమానము

**6, ప్రాణమును విసిగించు జగడగొండి స్త్రీ:**

సామెతలు 21:19. ప్రాణము విసికించు జగడగొండిదానితో కాపురము చేయుటకంటె అరణ్యభూమిలో నివసించుట మేలు.

Isaac E. Kusuma

## 7, భర్త ఆజ్ఞకు లోబడని స్త్రీ:

## భర్తకు కోపము పుట్టించిన స్త్రీ:

## నేరస్తురాలైన స్త్రీ:

## తిరస్కారమునకు తెరతీసిన స్త్రీ:

## (ఇంటికి అధికారి పురుషుడు మాత్రమే)

అందగత్తె అయ్యివుండవచ్చు గాని భర్త మాట వినదు, భర్త పరువు గౌరవ మర్యాదలు మంటగలిపేస్తాది.

ఎస్తేరు 1:10. ఏడవ దినమందు రాజు ద్రాక్షారసము త్రాగి సంతోషముగా నున్నప్పుడు, కూడివచ్చిన జనమునకును, అధిపతులకును రాణియైన వష్తియొక్క సౌందర్యమును కనుపరచవలెనని రాజకిరీటము ధరించుకొనిన ఆమెను తన సన్నిధికి పిలుచుకొని వచ్చునట్లు

11. రాజైన అహష్వేరోషు ఎదుట ఉపచారము చేయు మెహూమాను బిజ్తా హర్బోనా బిగ్తా అబగ్తా జేతరు కర్కసు అను ఏడుగురు నపుంసకులకు ఆజ్ఞాపించెను. ఆమె సౌందర్యవతి.

12. రాణియైన వష్తి నపుంసకులచేత ఇయ్యబడిన రాజాజ్ఞ ప్రకారము వచ్చుటకు ఒప్పకపోగా రాజు మిగుల కోపగించెను, అతని కోపము రగులుకొనెను.

13. విధిని రాజ్యధర్మమును ఎరిగిన వారందరిచేత రాజు ప్రతి సంగతి పరిష్కరించుకొనువాడు గనుక

14. అతడు కాలజ్ఞానులను చూచి రాణియైన వష్తి రాజైన అహష్వేరోషు అను నేను నపుంసకులచేత ఇచ్చిన ఆజ్ఞప్రకారము చేయకపోయినందున ఆమెకు విధినిబట్టి చేయవలసినదేమని వారినడిగెను.

Isaac E. Kusuma

15. అతని సన్నిధిని ఉండి రాజు ముఖమును చూచుచు, రాజ్యమందు ప్రథమపీఠముల మీద కూర్చుండు పారసీకులయొక్కయు మాదీయుల యొక్కయు ఏడుగురు ప్రధానులు ఎవరనగాకర్షెనా షెతారు అద్మాతా తర్షీషు మెరెను మర్సెనా మెమూకాను అనువారు.

16. మెమూకాను రాజు ఎదుటను ప్రధానుల యెదుటను ఈలాగు ప్రత్యుత్తరమిచ్చెను రాణియైన వష్తి రాజు ఎడల మాత్రము కాదు, రాజైన అహష్వేరోషు యొక్క సకల సంస్థానములలోనుండు అధిపతులందరి యెడలను జనులందరియెడలను నేరస్థురాలాయెను.

17. ఏలయనగా రాజైన అహష్వేరోషు తన రాణియైన వష్తిని తన సన్నిధికి పిలుచుకొని రావలెనని ఆజ్ఞాపింపగా ఆమె రాలేదను సంగతి బయలుపడగానే స్త్రీలందరు దానివిని, ముఖము ఎదుటనే తమ పురుషులను తిరస్కారము చేయుదురు.

18. మరియు పారసీకులయొక్కయు మాదీయులయొక్కయు నాయకపత్నులు రాణి చేసినదాని సమాచారము విని, రాణి పలికినట్లు ఈ దినమందు రాజుయొక్క అధిపతులందరితో పలుకుదురు. దీనివలన బహు తిరస్కారమును కోపమును పుట్టును.

19. రాజునకు సమ్మతిఆయెనా వష్తి రాజైన అహష్వేరోషు సన్నిధికి ఇకను రాకూడదని తమయొద్దనుండి యొక రాజాజ్ఞ పుట్టవలెను. అది తప్పకుండునట్లు పారసీకులయొక్కయు మాదీయుల యొక్కయు న్యాయముచొప్పున నియమింపవలెను. మరియు వష్తికంటె యోగ్యురాలిని రాణినిగా తాము చేయవలెను.

20. మరియు రాజు చేయు నిర్ణయము విస్తారమైన తమ రాజ్యమందంతట ప్రకటించినయెడల, ఘనురాలు గాని అల్పురాలుగాని స్త్రీలందరు తమ పురుషులను సన్మానించుదురని చెప్పెను.

Isaac E Kusuma

21. ఈ సంగతి రాజునకును అధిపతులకును అనుకూలముగా ఉండెను గనుక అతడు మెమూకాను మాట ప్రకారము చేసెను.

22. ప్రతి పురుషుడు తన యింటిలో అధికారిగా నుండవలెననియు, ప్రతి పురుషుడు తన స్వభాష ననుసరించి తన యింటివారితో మాటలాడవలెననియు ఆజ్ఞ ఇచ్చి,ప్రతి సంస్థానమునకు దాని వ్రాత ప్రకారముగాను, ప్రతి జనమునకు దాని భాష ప్రకారముగాను రాజు తన సకలమైన సంస్థానములకు దానిని గూర్చిన తాకీదులు పంపించెను.

**8, వ్యభిచార స్త్రీ:**

**అత్తగారిల్లు వదిలి అమ్మ గారింట వుండే వ్యభిచార స్త్రీ:**

న్యాయాధి 19:1. ఇశ్రాయేలీయులకు రాజులేని దినములలో లేవీయుడైన యొకడు ఎఫ్రాయిమీయుల మన్యపు ఉత్తర భాగమున పరదేశిగా నివసించుచుండెను. అతడు యూదా బేత్లెహేములోనుండి ఒక స్త్రీని తనకు ఉపపత్నిగా తెచ్చుకొనగా

2. అతని ఉపపత్ని అతనిని విడిచి ఒకనితో వ్యభిచరించి యూదా బేత్లెహేములోని తన తండ్రి యింటికి పోయి అక్కడ నాలుగు నెలలుండెను.

**9, భర్త భక్తుడైతే అతనిని వెంబడించని స్త్రీ:**

**భర్త సుఖాల్లో మాత్రమే ఆనందిస్తూ**

**భర్త కష్టాల్లో అతనిని వదిలేసే భక్తి ముసుగు గల స్త్రీ:**

**యెలోహీం ను వదిలేసి యదార్థతను వదిలేసి భర్తను చావమని కోరుతున్న భార్య:**

Isaac E.Kusuma

యోబు 2:9. అతని భార్య వచ్చి నీవు ఇంకను యథార్థతను వదలకయుందువా? యెలోహీం ను దూషించి మరణము కమ్మనెను.

10. అందుకతడు మూర్ఖురాలు మాటలాడునట్లు నీవు మాటలాడుచున్నావు; మనము యెలోహీం వలన మేలు అనుభవించుదుమా, కీడును మనము అనుభవింప తగదా అనెను. ఈ సంగతులలో ఏ విషయమందును యోబునోటి మాటతోనైనను పాపము చేయలేదు.

**<u>10, ఎన్నో బాధలుపడి చేసుకున్న వాడికి సుఖం ఇవ్వక మరొకడ్ని చేసుకుని వాడిని సుఖపెట్టక జీవితం సంసారాన్ని అల్లకల్లోలం చేసుకున్న గొడ్రాలైన స్త్రీ:</u>**

2.సమూయేలు 3:13. అయితే నీవుఒకపని చేయవలెను; దర్శనమునకు వచ్చునప్పుడు సౌలు కుమార్తెయగు మీకాలును నా యొద్దకు తోడుకొనిరావలెను; లేదా నీకు దర్శనము దొరకదనెను.

14. మరియు దావీదు సౌలు కుమారుడగు ఇష్బోషెతునొద్దకు దూతలను పంపి ఫిలిష్తీయులలో నూరుమంది ముందోళ్లను తెచ్చి నేను పెండ్లి చేసికొనిన మీకాలును నాకప్పగింపుమని చెప్పుడనగా

15. ఇష్బోషెతు దూతను పంపి, లాయీషు కుమారుడగు పల్తీయేలు అను దాని పెనిమిటియొద్దనుండి మీకాలును పిలువనంపెను.

16. దాని పెనిమిటి బహూరీమువరకు దాని వెనుక ఏడ్చుచు రాగా అబ్నేరునీవు తిరిగి పొమ్మనెను గనుక అతడు వెళ్లిపోయెను.

Isaac E Kusuma

11, జార స్త్రీ: ఇచ్ఛకములు ఆడు స్త్రీ:

వేశ్యావేషము వేసికొనిన కపటముగల స్త్రీ:

భర్తను క్యాంప్పుకు పంపించి విటకాండ్రను ఇంటికి  పిలిచే పనికిమాలిన స్త్రీ:

స్వేచ్ఛగా తిరిగే స్త్రీ:

సందుల దగ్గర కాచుకుని తిరిగే స్త్రీ:

సిగ్గుమాలిన స్త్రీ: దొంగ ముద్దులు పెట్టే స్త్రీ:

భక్తి మాటలు కూడా చెప్పే కపటమైన స్త్రీ:

లాలనమాటలచే లోపరచుకొనే స్త్రీ:

ఇచ్ఛకపు మాటలతో ఈడ్చుకొనిపోయే స్త్రీ:

గాయపరచి పడద్రోసే స్త్రీ:

చంపడానికి కూడా వెనుకాడని స్త్రీ;

పాతాళపు ఇల్లు కలిగిన స్త్రీ:

సామెతలు 7:5. అవి నీవు జారస్త్రీయొద్దకు పోకుండను ఇచ్ఛకములాడు పరస్త్రీకి లోబడకుండను నిన్ను కాపాడును.

6. నా యింటి కిటికీలోనుండి నా అల్లిక కిటికీలోనుండి నేను పారజూడగా జ్ఞానములేనివారి మధ్యను

7. ¸యౌవనుల మధ్యను బుద్ధిలేని పడుచువాడొకడు నాకు కనబడెను.

8. సందెవేళ ప్రొద్దు గ్రుంకినతరువాత చిమ్మచీకటిగల రాత్రివేళ

9. వాడు జారస్త్రీ సందుదగ్గరనున్న వీధిలో తిరుగు చుండెను దాని యింటిమార్గమున నడుచుచుండెను.

Isaac E. Kusuma

10. అంతట వేశ్యావేషము వేసికొనిన కపటముగల స్త్రీ ఒకతె వానిని ఎదుర్కొన వచ్చెను.

11. అది బొబ్బలు పెట్టునది, స్వేచ్ఛగా తిరుగునది, దాని పాదములు దాని యింట నిలువవు.

12. ఒకప్పుడు ఇంటియెదుటను ఒకప్పుడు సంతవీధులలోను అది యుండును. ప్రతి సందుదగ్గరను అది పొంచియుండును.

13. అది వానిని పట్టుకొని ముద్దుపెట్టుకొనెను సిగ్గుమాలిన ముఖము పెట్టుకొని యిట్లనెను

14. సమాధానబలులను నేను అర్పింపవలసియుంటిని నేడు నా మ్రొక్కుబళ్లు చెల్లించియున్నాను

15. కాబట్టి నేను నిన్ను కలిసికొనవలెనని రాగా నిన్ను ఎదుర్కొనవలెనని బయలుదేరగా నీవేకనబడితివి

16. నా మంచముమీద రత్నకంబళ్లను ఐగుప్తునుండి వచ్చు విచిత్రపుపనిగల నారదుప్పట్లను నేను పరచియున్నాను.

17. నా పరుపుమీద బోళము అగరు కారపుచెక్క చల్లి యున్నాను.

18. ఉదయము వరకు వలపుదీర తృప్తిపొందుదము రమ్ము పరస్పరమోహముచేత చాలా సంతుష్టి నొందుదము రమ్ము.

19. పురుషుడు ఇంట లేడు దూరప్రయాణము వెళ్లియున్నాడు

20. అతడు సొమ్ముసంచి చేత పట్టుకొని పోయెను. పున్నమనాటివరకు ఇంటికి తిరిగి రాడు అనెను

21. అది తన అధికమైన లాలనమాటలచేత వానిని లోపరచు కొనెను తాను పలికిన యిచ్చకపుమాటలచేత వాని నీడ్చుకొని పోయెను.

22. వెంటనే పశువు వధకు పోవునట్లును పరులచే జిక్కినవాడు సంకెళ్లలోనికి పోవునట్లును

Isaac E. Kusuma

23. తనకు ప్రాణహానికరమైనదని యెరుగక ఉరియొద్దకు పక్షి త్వరపడునట్లును వాని గుండెను అంబు చీల్చువరకు వాడు దానివెంట పోయెను.

24. నా కుమారులారా, చెవియొగ్గుడి నా నోటి మాటల నాలకింపుడి

25. జారస్త్రీ మార్గములతట్టు నీ మనస్సు తొలగనియ్యకుము దారి తప్పి అది నడచు త్రోవలలోనికి పోకుము.

26. అది గాయపరచి పడద్రోసినవారు అనేకులు అది చంపినవారు లెక్కలేనంతమంది

27. దాని యిల్లు పాతాళమునకుపోవు మార్గము ఆ మార్గము మరణశాలలకు దిగిపోవును.

## 12, పోకిరి చూపులు జారత్వ సంతతి కలిగిన స్త్రీ:

హోషేయ 2:3. మీ తల్లి పోకిరి చూపుచూడకయు దాని స్తనములకు పురుషులను చేర్చుకొనకయు నుండునట్లు మీరు ఆమెతో వాదించుడి; అది నాకు భార్య కాదు, నేను దానికి పెనిమిటిని కాను;

4. దాని పిల్లలు జారసంతతియైయున్నారు, వారి తల్లి వేశ్యాత్వము చేసియున్నది, వారిని కన్నది అవమానకరమైన వ్యాపారము చేయునది గనుక వారియందు నేను జాలిపడను.

## 13, సాతాను మాటలు విని భర్త ద్వారా తప్పులు చెయ్యిస్తూ ఉండే స్త్రీ:

ఆది 3:4. అందుకు సర్పము మీరు చావనే చావరు; 5. ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరవబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగిన వారై దేవతలవలె ఉందురనియు యెలోహీంకి తెలియునని స్త్రీతో చెప్పగా6. స్త్రీ ఆ వృక్షము

Isaac E Kusuma

ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను, అతడుకూడ తినెను;

## 14, భర్త స్థానమును ఆక్రమించి భర్తను తప్పు దారిలో నడిపించే మగలింగ వేషం వేసిన స్త్రీ:

1.రాజులు 21:4. నా-పిత్రార్జితమును నీకియ్యనని యెజ్రెయేలీయుడైన నాబోతు తనతో చెప్పిన దానిని బట్టి అహాబు మూతిముడుచుకొనినవాడై కోపముతో తన నగరునకుపోయి మంచముమీద పరుండి యెవరితోను మాటలాడకయు భోజనముచేయకయు ఉండెను.

5. అంతట అతని భార్యయైన యెజెబెలు వచ్చినీవు మూతిముడుచుకొనినవాడవై భోజనము చేయక యుండెదవేమని అతనినడుగగా

6. అతడు ఆమెతో ఇట్లనెను నీద్రాక్షతోటను క్రయమునకు నాకిమ్ము; లేక నీకు అనుకూలమైనయెడల దానికి మారుగా మరియొక ద్రాక్షతోట నీకిచ్చెదనని, యెజ్రెయేలీయుడైన నాబోతుతో నేను చెప్పగా అతడు నాద్రాక్షతోట నీకియ్యననెను.

7. అందుకతని భార్యయైన యెజెబెలుఇశ్రాయేలులో నీవిప్పుడు రాజ్యపరిపాలనము చేయుటలేదా? లేచి భోజనము చేసి మనస్సులో సంతోషముగా ఉండుము; నేనే యెజ్రెయేలీయుడైన నాబోతు ద్రాక్షతోట నీకిప్పించెదనని అతనితో చెప్పి

8. అహాబు పేరట తాకీదు వ్రాయించి అతని ముద్రతో ముద్రించి, ఆ తాకీదును నాబోతు నివాసము చేయుచున్న పట్టణపు పెద్దలకును సామంతులకును పంపెను.

Isaac E. Kusuma

9. ఆ తాకీదులో వ్రాయించిన దేమనగా ఉపవాసదినము జరుగవలెనని మీరు చాటించి నాబోతును జనులయెదుట నిలువబెట్టి

10. నీవు యెలోహీంని రాజును దూషించితివని అతనిమీద సాక్ష్యము పలుకుటకు పనికిమాలిన యిద్దరు మనుష్యులను సిద్ధపరచుడి; తీర్పు అయినమీదట అతని బయటికి తీసికొని పోయి రాళ్లతో చావగొట్టుడి.

11. అతని పట్టణపు పెద్దలును పట్టణమందు నివసించు సామంతులును యెజెబెలు తమకు పంపిన తాకీదు ప్రకారముగా జరిగించిరి.

12. ఎట్లనగా వారు ఉపవాసదినము చాటించి నాబోతును జనుల యెదుట నిలువబెట్టిరి.

13. అప్పుడు పనికిమాలిన యిద్దరు మనుష్యులు సమాజములో ప్రవేశించి అతని యెదుట కూర్చుండి నాబోతు యెలోహీంని రాజును దూషించెనని జనుల సమక్షమున నాబోతుమీద సాక్ష్యము పలుకగా వారు పట్టణము బయటికి అతనిని తీసికొని పోయి రాళ్లతో చావగొట్టిరి.

14. నాబోతు రాతి దెబ్బలచేత మరణమాయెనని వారు యెజెబెలునకు వర్తమానము పంపగా

15. నాబోతు రాతి దెబ్బల చేత మరణమాయెనని యెజెబెలు విని నాబోతు సజీవుడుకాడు, అతడు చనిపోయెను గనుక నీవు లేచి యెజ్రెయేలీయుడైన నాబోతు క్రయమునకు నీకియ్యనొల్లక పోయిన అతని ద్రాక్షతోటను స్వాధీనపరచుకొనుమని అహాబుతో చెప్పెను.

16. నాబోతు చనిపోయెనని అహాబు విని లేచి యెజ్రెయేలీయుడైన నాబోతు ద్రాక్షతోటను స్వాధీన పరచుకొనబోయెను.

Isaac E.Kusuma

## 15, యెలోహీం చిత్తమేమిటో తెలుసుకోకుండా భర్త ద్వారా తప్పులు చేయించే స్త్రీ: పైగ అసూయపడి గందరగోళం సృష్టించు కునే స్త్రీ:

ఆది 16:1. అబ్రాము భార్యయైన శారయి అతనికి పిల్లలు కనలేదు. ఆమెకు హాగరు అను ఐగుప్తీయురాలైన దాసి యుండెను.

2. కాగా శారయి ఇదిగో నేను పిల్లలు కనకుండ యెహోవా చేసియున్నాడు. నీవు దయచేసి నా దాసితో పొమ్ము; ఒకవేళ ఆమె వలన నాకు సంతానము కలుగవచ్చునని అబ్రాముతో చెప్పెను; అబ్రాము శారయి మాట వినెను.

3. కాబట్టి అబ్రాము కనాను దేశములో పదియేండ్లు కాపురమున్న తరువాత అబ్రాము భార్యయైన శారయి తన దాసియైన హాగరను ఐగుప్తీయురాలిని తీసికొని తన పెనిమిటియైన అబ్రామునకు భార్యగా ఉండునట్లు అతనికిచ్చెను.

4. అతడు హాగరుతో పోయినప్పుడు అది గర్భవతి ఆయెను. అది తాను గర్భవతి నైతినని తెలిసికొనినప్పుడు దాని యజమానురాలు దాని దృష్టికి నీచమైనదాయెను.

5. అప్పుడు శారయి నాకుసురు నీకు తగులును; నేనే నా దాసిని నీ కౌగిటికిచ్చిన తరువాత తాను గర్భవతినైతినని తెలిసికొనినప్పుడు నేను దాని దృష్టికి నీచమైనదాననైతిని; నాకును నీకును యెహోవా న్యాయము తీర్చును గాక అని అబ్రాముతో అనెను.

## 16, మామ గారికి అత్తగారికి మనోవేధన కలుగజేసే శాడిస్టు స్త్రీలు: ప్రాణము విసిగించే జగడగొండి స్త్రీలు:

## కుటుంబాలలో గొడవలు, కలహాలు కలిగించే స్త్రీలు:

Isaac E. Kusuma

ఆది 26:34. ఏశావు నలువది సంవత్సరములవాడైనప్పుడు హిత్తీయుడైన బేయేరీ కుమార్తెయగు యహూదీతును హిత్తీయుడైన ఏలోను కుమార్తెయగు బాశెమతును పెండ్లిచేసికొనెను.

35. వీరు ఇస్సాకునకును రిబ్కాకును మనోవేదన కలుగజేసిరి.

## 17, పరాయి పురుషులపై కన్ను వేసి భర్తలకు ద్రోహం చేసే స్త్రీలు: పరాయి పురుషులతో చూడండి ఎలా ప్రతిరోజు మాట్లాడుతూ ఉంటారో?

ఆది 39:6. అతడు తనకు కలిగినదంతయు యోసేపు చేతికప్పగించి, తాను ఆహారము తినుట తప్ప తనకేమి ఉన్నదో ఏమి లేదో విచారించినవాడుకాడు. యోసేపు రూపవంతుడును సుందరుడునైయుండెను.

7. అటుతరువాత అతని యజమానుని భార్య యోసేపుమీద కన్నువేసి-తనతో శయనించుమని చెప్పెను

8. అయితే అతడు ఒప్పక నాయజమానుడు తనకు కలిగినదంతయు నా చేతికప్పగించెనుగదా, నా వశమున తన యింటిలో ఏమి ఉన్నదో అతడెరుగడు; ఈయింటిలో నాకంటె పైవాడు ఎవడును లేడు.

9. నీవు అతని భార్యవైనందున నిన్ను తప్ప మరి దేనిని నాకప్పగింపకయుండలేదు. కాబట్టి నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి యెహోవాకు విరోధముగా పాపము కట్టుకొందునని తనయజమానుని భార్యతో అనెను.

10. దినదినము ఆమె యోసేపుతో మాటలాడుచుండెను గాని అతడు ఆమెతో శయనించుటకైనను ఆమెతో నుండుటకైనను ఆమె మాట విన్నవాడుకాడు.

Isaac E.Kusuma

## 18, కోరిక తీరకపోవడంతో నిందలు, అబండములు వేసి పగ తీర్చుకునే పనులు చేసే స్త్రీలు:

ఆది 39:11. అట్లుండగా ఒకనాడు అతడు తన పనిమీద ఇంటిలోపలికి వెళ్లినప్పుడు ఇంటి మనుష్యులలో ఎవరును అక్కడ లేరు.

12. అప్పుడామె ఆతని వస్త్రము పట్టుకొని తనతో శయనింపుమని చెప్పగా అతడు తన వస్త్రమును ఆమె చేతిలో విడిచిపెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెను.

13. అతడు తన వస్త్రమును ఆమె చేతిలో విడిచి తప్పించుకొనిపోవుట ఆమె చూచినప్పుడు

14. తన యింటి మనుష్యులను పిలిచిచూడుడి, అతడు మనలను ఎగతాళి చేయుటకు ఒక హెబ్రీయుని మనయొద్దకు తెచ్చియున్నాడు. నాతో శయనింపవలెనని వీడు నా యొద్దకురాగా నేను పెద్దకేక వేసితిని.

15. నేను బిగ్గరగా కేకవేయుట వాడు విని నా దగ్గర తన వస్త్రమును విడిచిపెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెనని వారితో చెప్పి

16. అతని యజమానుడు ఇంటికి వచ్చువరకు అతని వస్త్రము తనదగ్గర ఉంచుకొనెను.

17. అప్పుడామె తన భర్తతో ఈ మాటల చొప్పున చెప్పెను నీవు మనయొద్దకు తెచ్చిన ఆ హెబ్రీదాసుడు నన్ను ఎగతాళి చేయుటకు నాయొద్దకు వచ్చెను.

18. నేను బిగ్గరగా కేక వేసినప్పుడు వాడు తన వస్త్రము నా దగ్గర విడిచిపెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెననెను

Isaac E. Kusuma

19. కాబట్టి అతని యజమానుడు ఇట్లు నీ దాసుడు నన్ను చేసెనని తన భార్య తనతో చెప్పిన మాటలు విన్నప్పుడు కోపముతో మండిపడి

20. అతనిని పట్టుకొని రాజు ఖైదీలు బంధింపబడు చెరసాలలో వేయించెను. అతడక్కడ చెరసాలలో ఉండెను.

## 19, భర్తకి తప్పుడు సలహాలు ఇస్తాది: అతనితో తప్పులు చెయ్యిస్తాది. పరిస్తితులు విషమించాక చల్లగా జారుకునే స్త్రీలు:

ఎస్తేరు 5:9. ఆదినమందు హామాను సంతోషించి మనోల్లాసముగలవాడై బయలువెళ్లి, రాజుగుమ్మమునందు మొర్దెకై తన్ను చూచియు అతడు లేచి నిలువకయు కదలకయు ఉన్నందున మొర్దెకై మీద బహుగా కోపగించెను.

10. అయితే హామాను కోపము అణచుకొని తన యింటికిపోయి తనస్నేహితులను తన భార్యయైన జెరెషును పిలిపించి

11. తనకు కలిగిన గొప్ప ఐశ్వర్యమును గూర్చియు, చాలామంది పిల్లలు తనకుండుటను గూర్చియు, రాజు తన్ను ఘనపరచి రాజు క్రిందనుండు అధిపతులమీదను సేవకులమీదను తన్ను ఏలాగున పెద్దగా చేసెనో దానిని గూర్చియు వారితో మాటలాడెను.

12. మరియు అతడు రాణియైన ఎస్తేరు తాను చేయించిన విందునకు రాజును నన్ను తప్ప మరి యెవనిని పిలిపించలేదు,రేపటి దినమున కూడ రాజుతో కలిసి విందునకు రమ్మని నాకు సెలవైనదని తెలియజేసెను.

13. అయితే యూదుడైన మొర్దెకై రాజుగుమ్మమున కూర్చునియుండుట నేను చూచునంత కాలము ఆ పదవి అంతటివలన నాకు ప్రయోజనమేమియు లేదని అతడు చెప్పగా

Isaac E. Kusuma

14. అతని భార్యయైన జెరెషును అతని స్నేహితులందరును ఏబది మూరల ఎత్తుగల యొక ఉరికొయ్య చేయించుము; దాని మీద మొర్దెకై ఉరి తీయింపబడునట్లు రేపు నీవు రాజుతో మనవి చేయుము; తరువాత నీవు సంతోషముగా రాజుతో కూడ విందునకు పోదువు అని అతనితో చెప్పిరి. ఈ సంగతి హామానునకు యుక్తముగా కనబడినందున అతడు ఉరికొయ్య యొకటి సిద్ధము చేయించెను.

ఎస్తేరు 6:12. తరువాత మొర్దెకై రాజు గుమ్మమునొద్దకు వచ్చెను; అయితే హామాను తల కప్పుకొని దుఃఖించుచు తన యింటికి త్వరగా వెళ్లి పోయెను.

13. హామాను తనకు సంభవించినదంతయు తన భార్యయైన జెరెషుకును తన స్నేహితులకందరికిని తెలుపగా, అతని యొద్దనున్న జ్ఞానులును అతని భార్యయైన జెరెషును ఎవనిచేత నీకు అధికార నష్టము కలుగుచున్నదో ఆ మొర్దెకై యూదుల వంశపువాడైనయెడల అతనిమీద నీకు జయము కలుగదు, అతనిచేత అవశ్యముగా చెడిపోదువని ఆతనితో అనిరి.

## 20, భర్తలచేత అబద్ధాలు ఆడించే స్త్రీలు: మరళా ఏమీ ఎరుగని నంగనాచుల్లా యాక్టింగు చేయిస్తూ ఉండే స్త్రీ:

అ.కార్య 5:1. అననీయ అను ఒక మనుష్యుడు తన భార్యయైన సప్పీరాతో ఏకమై పొలమమ్మెను.

2. భార్య యెరుకనే వాడు దాని వెలలో కొంత దాచుకొని కొంత తెచ్చి అపొస్తలుల పాదములయొద్ద పెట్టెను.

3. అప్పుడు పేతురు అననీయా, నీభూమి వెలలో కొంత దాచుకొని పరిశుద్ధాత్మను మోసపుచ్చుటకు సాతాను ఎందుకు నీ హృదయమును ప్రేరేపించెను.?

Isaac E.Kusuma

4. అది నీయొద్ద నున్నపుడు నీదే గదా? అమ్మిన పిమ్మట అది నీవశమై యుండలేదా? యెందుకు ఈ సంగతి నీహృదయములో ఉద్దేశించుకొన్నావు? నీవు మనుష్యులతో కాదు యెలోహీంతోనే అబద్ధమాడితివని వానితో చెప్పెను.

5. అననీయ యీ మాటలు వినుచునే పడి ప్రాణము విడువగా వినినవారి కందరికిని మిగుల భయము కలిగెను;

6. అప్పుడు పడుచు వారు లేచి వానిని బట్టతో చుట్టి మోసికొనిపోయి పాతిపెట్టిరి.

7. ఇంచుమించు మూడు గంటల సేపటికి వాని భార్య జరిగినది యెరుగక లోపలికి వచ్చెను.

8. అప్పుడు పేతురు మీరు ఆ భూమిని ఇంతకే అమ్మితిరా నాతో చెప్పుమని ఆమెను అడిగెను. అందుకామె అవును ఇంతకే అని చెప్పెను.

9. అందుకు పేతురు సర్వాధికారియొక్క ఆత్మను శోధించుటకు మీరెందుకు ఏకీభవించితిరి? ఇదిగో నీ పెనిమిటిని పాతిపెట్టినవారి పాదములు వాకిటనే యున్నవి; వారు నిన్నును మోసికొని పోవుదురని ఆమెతో చెప్పెను.

10. వెంటనే ఆమె అతని పాదములయొద్ద పడి ప్రాణము విడిచెను. ఆ పడుచువారు, లోపలికి వచ్చి, ఆమె చనిపోయినది చూచి, ఆమెను మోసికొనిపోయి, ఆమె పెనిమిటియొద్ద పాతిపెట్టిరి.

11. సంఘమంతటికిని, ఈ సంగతులు వినినవారికందరికిని మిగుల భయము కలిగెను.

## 21, ఎంతసేపూ మనసంతా అమ్మగారి ఇంటిమీదే ఉంటాది. అవకాశం దొరికితే చాలు పుట్టింటికి పరుగెట్టే స్త్రీలు:

Isaac F. Kusuma

రూతు 1:14. వారు ఎలుగెత్తి యేడ్వగా ఓర్పాతన అత్తను ముద్దుపెట్టుకొనెను, రూతు ఆమెను హత్తుకొనెను. ఇట్లుండగా

15. ఆమె ఇదిగో నీ తోడికోడలు తన జనులయొద్దకును తన యెలోహీంయొద్దకును తిరిగి పోయినదే; నీవును నీతోడికోడలి వెంబడివెళ్లుమనెను.

**22, భక్తిపరులైన పిల్లలను సహితం వారు భ్రష్టులనుగా మార్చేసే స్త్రీలు:**

ద్వితీ 7:3. నీవు వారితో వియ్యమందకూడదు, వాని కుమారునికి నీకుమార్తె నియ్యకూడదు, నీ కుమారునికి వాని కుమార్తెను పుచ్చుకొనకూడదు.

4. నన్ను అనుసరింపకుండ ఇతర దేవతలను పూజించునట్లు నీకుమారుని వారు మళ్లించుదురు, అందునుబట్టి యావె కోపాగ్ని నీమీద రగులుకొని ఆయన నిన్ను త్వరగా నశింపజేయును.

ప్రసంగి 7:26. మరణముకంటె ఎక్కువ దుఃఖము కలిగించునది ఒకటి నాకు కనబడెను; అది వలల వంటిదై, ఉరులవంటి మనస్సును బంధకములవంటి చేతులును కలిగిన స్త్రీ; యెలోహీం దృష్టికి మంచివారైనవారు దానిని తప్పించుకొందురు గాని పాపాత్ములు దానివలన పట్టబడుదురు.

# స్త్రీల విషయములో జాగ్రత్త:

## Woman means Woe unto man

**Bro. Isaac E. Kusuma   98493 85038**

Isaac E. Kusuma